జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 22 | మే | 2025 ◆ పేజీలు : 4

## టీచర్లు సైబర్ క్రైమ్, పోక్సో , మానవ రవాణాలపై అవగాహన కలిగి ఉండాలి

- డి.ఎస్.పి సతీష్ కుమార్



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 21, ప్రజాజ్యోతి :** ఉపాధ్యాయులందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పాల్వ డి.ఎస్.పి సతీష్ కుమార్ కోరారు. బుధవారం పాత పాల్వంచ హై స్కూలు లో జరగుతున్న జిల్లా స్థాయి జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణా తరగతులకు హాజరై సైబర్ క్రైమ్ ,పోక్సో , మానవ రవాణ చట్టాల పై

మిగతా 2 లో...




- సీతారామ నీటి మళ్లింపులో కొత్తగూడెం నియోజక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం
- ప్రత్యేక ప్రణాళికతో గ్రామీణ రహదారుల అనుసంధానం.
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కాగా 'పక్కా'ఇల్లు మంజూరికి కృషి
- రాజీవ్ యువ వికాసంలో పథకం అమలులో వివక్ష ఉండబోదు.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

## జిల్లా రైతాంగం సాగునీటి కష్టాలు తీర్చేవిధంగా...

## సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో మార్పు జరగాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 21, ప్రజాజ్యోతి:** జిల్లా రైతాంగ సాగునీటి కష్టాలు తీర్చేవిధంగా, ఈ ప్రాంత రైతులకు ఈ జిల్లా నీటి వనరు ఉపయోగపడేలా సీతారామ ప్రాజెక్టు, కాల్వల నిర్మాణం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబ శివరావు ప్రభుత్వాన్ని కోరారు బుదవారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలు పరిధిలో 4.49 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నాటి పాలకులు అనాలోచిత నిర్ణయాలతో గోదావరి జలాలు ఈ జిల్లా ప్రజలకు అందకుండా పోయే ప్రమాదం ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీటిని అందించాలని ప్రత్యేకంగా కొత్తగూడెం నియోజక వర్గానికి అధిక సాగునీటిని అందించాలని అన్నారు. ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఈ జిల్లా రైతులకు నీరు అందించేందుకు

మిగతా 2 లో...



## సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 21, ప్రజాజ్యోతి :** సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్ , సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణకోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన

మిగతా 2 లో...

## అన్నీ సోషల్ మీడియాలోనే...

2 లో..

సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవడానికి సోషల్ మీడియా ఇప్పుడు పలు విషయాలకు వేదికగా మారింది. కొందరు ఉదయం లేవగానే సూక్తులు పోస్టు చేస్తారు. మరికొందరు విమర్శ నాస్త్రాలు ఎక్కుపెడతారు. ఇంకొందరు రోజును బట్టి ఆధ్యా త్మిక వివరాలు పెడుతుంటారు. వ్యాపార ప్రక టనలకూ ఇదే వేదికను ఉపయోగిం చుకుంటున్నారు. స్మార్ట్ ఫోన్ అందుబాటు లోకి వచ్చిన తర్వాత ప్రజల జీవనశైలి మారింది. ప్రతి విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకోవడం పెరిగిపోయింది.

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

- సూక్తులు, విమర్శనాస్త్రాలు
- ఆధ్యాత్మిక సంబంధ విషయాలు
- వ్యక్తిగత ప్రతిభ చాటి చెప్పేందుకు అదే వేదిక
- స్టేటస్ లు, స్టోరీలతో హల్ చల్





## టీచర్లు సైబర్ క్రైమ్, పోక్సో , మానవ రవాణాలపై అవగాహన కలిగి ఉండాలి




(మొదటి పేజీ తరువాయి...)

అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు టెక్నాలజీ పెరగడం వలన సైబర్ నేరగాళ్లు రకరకాల పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఉదాహరణకు లాటరీ తగిలిందని, బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని , సిబిఐ ఆఫీసర్స్ అని బెదిరించడం లాంటి ఫేక్ కాల్స్ వస్తుంటాయని, అంతేకాక సోషల్ మీడియా లింక్స్ వస్తువులు కస్టమ్స్ ఆఫీస్ లో ఉన్నాయి డబ్బులు పంపండి అని వచ్చే ఫోన్ కాల్స్ ను నమ్మరాదని పేర్కొన్నారు. తప్పని పరిస్థితుల్లో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లయితే తక్షణమే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేదా 1930 కి గంటలోపు ఫోన్ చేయాలని సూచించారు. ఇటీవల మైనర్ బాలికలు , బాలురపై లైంగిక దాడులు జరుగుతున్నాయని దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం పోక్సో చట్టం తెచ్చిందన్నారు . పేదరికంతో మనవ అక్రమ రవాణా జరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. డబ్బు ఆశ చూపి కోంతమంది బ్రోకర్లు గల్ఫ్ దేశాలకు తరలించి ప్రజలను హింసిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యారాలు, కోర్స్ డైరెక్టర్ పద్మలత, డి.ఎస్.పి సతీష్ కుమార్, డిగ్రీ లెక్చరర్ డా . శ్రీదేవి లను పూల మొక్క, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ కవి సురేష్ బాబు, తోటమల్ల డి ఆర్ పి లు ఎడారి ప్రకాష్, పరమయ్య , కమలాకర్ , జయబాబు లు పాల్గొన్నారు .

## సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వేలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించుకునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. చెరువులు, కాలువల వెంట సుబాబులు, తంగేడు తాటి చెట్లను విస్తృతంగా నాటే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల వెంట పిల్ల కాలువల నిర్మాణం, పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అవసరమైన సాండ్ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈలు అర్జున్ రావు, సురేష్ కుమార్ అశ్వరావుపేట, ఇల్లందు ఈఈ చారి, డిఈ లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## జిల్లా రైతాంగం సాగునీటి కష్టాలు తీర్చేవిధంగా...

# సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో మార్పు జరగాలి





(మొదటి పేజీ తరువాయి...)

కృషి జరుగుతుందని తెలిపారు. పట్టణాలకు దీటుగా గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గల్లీకి రహదారులు డ్రైన్ల నిర్మాణానికి పక్కా ప్రణాళికతో నిధులు వెచ్చిస్తున్నామని, అతి త్వరలోనే చిన్న చిన్న గల్లి రోడ్లను కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, టీడీపీ రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, వైఎస్ గిరి, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండా వెంకన్న, బాలినేని నాగేశ్వరావు ఉపేందర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు వివిధ శాఖల డీఈలు ఏఈలు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ సోషల్ మీడియాలోనే...




**భద్రాచలం , మే 21, ప్రజాజ్యోతి :** సమాచారాన్నిఇచ్చి పుచ్చుకోవడానికి సోషల్ మీడియా ఇప్పుడు పలు విషయాలకు వేదికగా మారింది. కొందరు ఉదయం లేవగానే సూక్తులు పోస్టు చేస్తారు. మరికొందరు విమ ర్శనాస్త్రాలు ఎక్కుపెడతారు. ఇంకొందరు రోజును బట్టి ఆధ్యాత్మిక వివరాలు పెడుతుంటారు. వ్యాపార ప్రకటనలకూ ఇదే వేదికను ఉపయోగించుకుంటున్నారు. స్మార్ట్ ఫోన్ అందుబాటు లోకి వచ్చిన తర్వాత ప్రజల జీవనశైలి మారింది. ప్రతి విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకోవడం పెరిగిపోయింది. అందులోనూ స్టేటస్, స్టోరీల్లో బర్త్డే నుంచి మొదలుకుని ప్రతి విషయాన్ని పంచు కుంటున్నారు. కొందరు రోజులో నాలుగైదు సార్లైనా స్టేటస్, స్టోరీలు మార్చుతున్నారు. వారు పెట్టిన పోస్టును ఎంత మంది చూశారు? ఎవరైనా ప్రతిస్పందించారా? అని ఆతృతగా వెతుకుతున్నారు.

### ఇట్లు.. మేము బాగున్నాం..

ఇప్పుడున్న బిజీ లైఫ్ లో బంధువులు, స్నేహితులకు కనీసం ఫోన్లు చేసి యోగ క్షేమాలు తెలుసుకునే సమయం ఉండటం లేదు. ఏదైనా కార్యక్రమంలో కలిసినప్పుడు హాయ్.. బాయ్ అన్నట్లుగా ఉంటుంది. కనీసం పిల్లలు, కుటుంబ పరిస్థితులు గురించి అడిగేవారు కాని, చెప్పేవారు లేరు. వీరికి స్టేటస్, స్టోరీలు ఒక మాధ్యమంగా మారాయి. ఉదాహరణకు ఏదైనా విహార, శుభకార్యాలు, తీర్థయాత్రకు వెళ్లారంటే అందుకు సంబంధించిన ఏ రోజుకు ఆ రోజు ఫొటోలు సమయంతో సహా కుటుంబ సభ్యులంతా ఉండే ఫొటోలు పోస్టు చేసి ఆనందిస్తున్నారు. ఆ పోస్టులను చూసిన వారు ఫలానా వారు ఫలానా ఊరికి యాత్రకు వెళ్లినట్లు ఉన్నారని వెంటనే గ్రహిస్తారు. మరికొందరు వారికి ఏదైనా చెడు జరిగిందంటే ఉదాహరణకు రోడ్డు ప్రమాదమో లేదా ఇతర ప్రమాదాలు, ఆరోగ్యం బాగాలేక పోయినా వారి స్థితిని తెలియజేస్తే ఇతరుల సానుభూతిని పొందేందుకు పోస్టు చేస్తూ ఉంటారు. పోస్టు చూసిన వారు అయ్యో వారికి ఆరోగ్యం బాగాలేదా అని తెలుసుకుని స్వయంగా వెళ్లడమో లేదా ఫోన్ చేసి పరామర్శించడమో చేస్తున్నారు. జన్మదినం, వివాహ వార్షికోత్సవం, ఇతర విషయాలు స్టేటస్, స్టోరీల్లో పోస్టు చేస్తుండడంతో వారికి తెలిసిన వారు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. చాలా మంది తమ వ్యక్తిగత ప్రతిభ చాటడానికి సోషల్ మీడియాను ఉపయోగించుకుంటున్నారు. ఎందులోనైనా వారు ప్రతిభ సాధించి ఉంటే అప్పటికప్పుడు వీడియో తీసి పోస్టు చేస్తున్నారు. ఈ పోస్టును చూసిన వారు అభినందనలతో ముంచెత్తుతున్నారు. దీనివల్ల మానసికానందం పొందుతున్నారు.

### వ్యాపార ప్రకటనలకు..

వ్యాపారభివృద్ధికి ఇప్పుడు సోషల్ మీడియా ఒక వేదికగా మారింది. అందులో అందరూ ఎక్కువగా చూసే వాట్సాప్ స్టేటస్ ను చాలా మంది వ్యాపారులు తమ వ్యాపారాభివృద్ధి కోసం ఉపయోగించుకుంటున్నారు. వ్యాపారం గురించి బ్రోచర్లు ముద్రించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఆయా వస్తువుల వివరాలు, వాటిలోని ఫీచర్లు, ధర గురించి అందులోనే పోస్టు చేస్తుండటంతో చూసిన చాలా మంది వెంటనే సంబంధిత వ్యక్తికి ఫోన్ చేసి వస్తువును కొనుగోలు చేస్తున్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలన : అదనపు కలెక్టర్ విద్యా చందన

**టేకులపల్లి, మే21, ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ గ్రామంలో రైతు సీతారాములు జాతీయ ఉపాధి హామీ పథకం ఫారం పాండు పనులు బుధవారం అదనపు కలెక్టర్, డిఆర్డిఓ విద్యాచందన పరిశీలించారు. ఉపాధి హామీ కూలీల పనిదినాలు, తదితర వసతులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలను పనుల ఎండ వేడిమికి గురికాకుండా ఉదయం పూటే పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కూలీలకు కనీస వేతనం గురించి అడిగి తెలుసుకున్నారు. పనుల్లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడుతాయన్నారు.



పలు గ్రామాల్లోని నర్సరీలు, ఇంకుడు గుంటల నిర్మాణం పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నర్సరీ, పార్కులలో విద్యా సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయంలో అవకాశం ఉన్న ప్రతి చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసి వాటి నిర్మాణాలను ఆన్లైన్లో అప్లై చేయవలసిందిగా సిబ్బందికి ఆదేశించారు. గ్రామ పంచాయతీలోని బోరుబావి ఉన్న ప్రతి రైతుకు ఖచ్చితంగా ఫారం పాండు నిర్మాణాలను ఏర్పాటు చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. కూలీలకు వేతనం రేటు ప్రతిరోజు 370 రూపాయలకు తగ్గకుండా పని చేయించాలని సిబ్బందిని ఆదేశించా రు. ఉపాధి శ్రామికుడికి తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఉపాధి సిబ్బందికి ఎక్కువ స్థాయిలో అవగాహన కలిగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, కార్యదర్శులు పవిత్ర కవితా కృష్ణ చైతన్య, సంజీవ్, సాంకేతిక సహాయకులు ఈశ్వరి, చందమాల్, క్షేత్ర సహాయకులు సత్యనారాయణ, లకన్, పూర్ణ, నరేష్ పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన




**టేకులపల్లి, మే21, ప్రజాజ్యోతి :** చింతోని చెలక గ్రామంలో జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి జె. కిషోర్ , ఏడిఏ లాల్ చంద్ ఆద్వర్యంలో గోద్రేజ్ ఆగ్రోవేట్ కంపెనీ వారు పామాయిల్ సాగుపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ పామాయిల్ మొక్కలు ఎకరానికి 50 మొక్కలు వేసుకోవాలి సాగు చేసిన రైతులకు డ్రిప్ ఎస్సీ, ఎస్టీ, రైతులకు 100% సబ్సిడీ, బీసీ రైతులకు 90%, ఓసి రైతులకు 80%, సబ్సిడిపై ఇవ్వబడును. మూడు సంవత్సరాల వరకు ఎకరానికి 4200 రూ॥ చొప్పున రైతు ఖాతాలో జమ చేయబడును. ప్రస్తుతానికి మన మండలంలో 800 ఎక రాలు విస్తీర్ణం లో పామాయిల్ సాగు చేస్తున్నారు. పామాయిల్ మొక్క 30 సంవత్సరాల వరకు గెలలు వస్తాయని నికర ఆదాయం ఉంటుంది. కావు న రైతులు పామాయిల్ సాగు చేస్తూ అంతర పంటగా మునగ సాగు చేయాల ని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఏవో అన్నపూర్ణ, హెచ్ ఓ స్రవంతి, ఏ ఈ ఓ రెహనా, జైన్ ఇరిగేషన్ మేనేజర్, రైతులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసంలో దళారులను కట్టడి చేయాలి



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 21, ప్రజా జ్యోతి :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో దళారులను కట్టడి చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. యాకూబ్ పాషా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన కార్పోరేషన్ రుణాల కోసం, లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నప్పుడు కొంతమంది దళారులు నేరుగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు వెళ్ళి రుణాలు విడుదల కాకముందే దరఖాస్తు చేసుకున్న యూనిట్ విలువలో 30 నుండి 40 శాతం కమిషన్ ఇచ్చేలా ముందస్తుగా ఒప్పందం చేసుకున్న తర్వాతే లబ్ధిదారుల ఎంపిక చేశారన్నారు. ఈ విషయంపై గత ప్రభుత్వ హయాంలో అధికారులకు ఫిర్యాదులు అందించినా చూసి చూడనట్లు వ్యవహరించారన్నారు. తాజాగా రాజీవ్ యువ వికాస పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు దళారులు వెళ్ళి తమకు కమిషన్ అందిస్తేనే పక్కగా లోన్ వచ్చేలా చేస్తామని ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తక్షణ మే రాజీవ్ యువ వికాస పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నగదు నేరుగా వారి ఖాతాలోకి బదిలీ అయ్యేలా చేసి, దళారుల ఆట కట్టిం చాలని చెప్పారు. లేనిపక్షంలో ప్రభుత్వం లక్ష్యాన్ని అందుకోలేదని నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగేలా ఉందని, ముందస్తుగా జిల్లా కలెక్టర్ వినతి పత్రం ద్వారా తెలియజేసిన్నట్లు పేర్కొన్నారు. యూనిట్ల మం జూరులో లబ్ధిదారుల ఎంపిక లో కీలకంగా వ్యవహరిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులకు తగిన విధంగా ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు.

## దేశ సమైక్యత కోసం బలిదానం అయిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ



**పాల్వంచ(రూరల్ ), మే 21, ప్రజా జ్యోతి :** దేశ సమైక్యత, సమగ్రతల కోసం గాంధీ కుటుంబం బలిదానం అయిందని ఇందిరా, రాజీవుల ఆశయాలే దేశానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉగ్రవాదాన్ని రూపుమాపాలని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణారావు, రా టీ ఏ డైరెక్టర్ బాదర్ల జోషి, ఐ ఎన్ టి యూ స్ నాయకులు స్ ఏ జలీల్ , కాంగ్రెస్ నాయకులు బద్దికిషోర్, గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఏడిఈ వై వెంకటేశ్వర్లు ఉండేటి శాంతి వర్ధన్ పులి సత్యనారాయణ, చింతా నాగరాజు, బానోతు దేవిలాల్, డిష్ నాగేశ్వరరావు కాపా శ్రీను ఎస్కే చాంద్ పాషా, వాసు మల్లసుందర్రావు, శనగా రామచందర్, బానోతు బాలాజీ, కొమర్రాజు విజయ్, భార్గవ్, ఎస్కే బాషా, సుమన్, రాంబాబు, యమ్మన మల్లికార్జున్, మస్నా శీను, కట్టా సోమయ్య, లింగ్యా నాయక్, రాములు నాయక్, బాలు నాయక్, కూరగాయల మార్కెట్ సభ్యులు చంద్రశేఖర్, సత్యనారాయణ, శివ, కిరణ్, ఉమా, దుర్గారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు .

## రసీదు ప్రకారం డబ్బులు తీసుకొని సమయపాలన పాటించాలి

- **తహశీల్దార్ ముత్తయ్య**



**టేకుల ప ల్లి, మే2 1 , ప్రజాజ్యోతి:** మండలంలో మీసేవలు బినామీలతో నడుస్తున్నట్లు సమచారం ఉంది. రసీదు ప్రకారం డబ్బులు తీసుకొని సమయపాలన పాటించా లని టేకులపల్లి తహశీల్దార్ పి. ముత్తయ్య అన్నారు. బుధవారం టేకులపల్లి తహశీల్దార్ కార్యాలయంలో మండలంలో ఉన్న మీసేవ దారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మీసేవలను బినామీలతోని నడుస్తున్నట్లు సమచారం ఉంది. అలాగే వారు రసీదు ప్రకారం డబ్బులు తీసుకొవాలని, ప్రతి రోజు సమయపాలన పాటించని మీసేవల ఆర్థరైజేషన్ ను తొలగించబడుతుందని హెచ్చరించారు. అలాగే బేతంపూడి సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో తహశీల్దార్ ముత్తయ్యను శాలువతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది ప్రేమచారి, వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సింగరేణి కార్మికుడు మృతి



**ఇల్లందు, మే 21, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఎస్ అండ్ పీసీ విభాగంలో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డు రాజ్ కుమార్ బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. రాజ్ కుమార్ మృతి పట్ల ఎస్ అండ్ పీసీ అధికారులు, సెక్యూరిటీ గార్డులు, ఏరియా అధికారులు, కార్మిక సంఘాల నేతలు సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## భర్త ఇంటి ముందు బైఠాయించిన భార్య



**బూర్గంపాడు,మే21, ప్రజా జ్యోతి :** తనకు న్యాయం చేయాలని భర్త ఇంటి ఎదుట భార్య బైఠాయించిన సంఘటన బుధవారం బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం సారపాక రాజీవ్ నగర్ కాలనీకి చెందిన కేసుపాక వీరన్నతో బిందు కు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. కాగా తనకు పిల్లలు లేరనే నెపంతో మరో మహిళ దానూరి స్వరూప అనే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని అన్యాయం చేస్తున్నాడని ఆమె వాపో యింది. అంతేకాకుండా శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారని, అందుకు అత్త, మామలు కూడా తన భర్తకి సపోర్ట్ చేస్తున్నారని తెలిపింది. గతంలో పలుమార్లు పెద్దల సమక్షంలో పాల్వంచ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని, తనకు న్యాయం జరిగే వరకు ఇంటి ముందే పోరాడుతానని తేల్చి చెప్పింది.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**టేకులపల్లి,మే 21, ప్రజాజ్యోతి :** దివంగత నేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక రంగాన్ని భారతదేశానికి పరి చయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని, ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్ గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాని అని ప్ర పంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యా నాయక్, భూక్యా సర్దార్, పూన్య, నర్సయ్య, అఫ్రోజ్, రవీందర్ సింగ్, బానోత్ రవి, సంజయ్, గాంధీ, సేవియా, సాయి, మల్సూర్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## కోచింగ్ లేకుండా రాష్ట్రంలో తొలి ర్యాంకు సాధించిన సెయింట్ జోసెఫ్ విద్యార్థి



**చుంచుపల్లి, మే 21,ప్రజా జ్యోతి :** తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాల్లో చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామ పంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించి రికార్డు సృష్టించాడు. బొమ్మిశెట్టి చాణక్య అభినవ (హాల్ టికెట్ నెంబర్:-2512230033) ఎలాంటి కోచింగ్ లేకుండా పదవ తరగతి బోర్డు పరీక్షల ప్రిపరేషన్ తోనే ఈ ఘనత సాధించాడు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి చాణక్య అభినవ ని అభినందించారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో జరగబోవు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో మరెన్నో ర్యాంకులు సాధించాలని తెలిపారు.

## నియోజకవర్గంలో ప్రజలకు మంచినీటి సమస్య ఉండకూడదు

- మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం, మే 21, ప్రజాజ్యోతి:** భద్రాచలం నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎక్కడా కూడా మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పై విధంగా ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు మంచినీటి సమస్యతో బాధపడకుండా ఎప్పటికప్పుడు నీటి సరఫరాపై దృష్టిసారించాలన్నారు. మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలు లేకుండా, అన్ని గ్రామాల్లో సకాలంలో నీటి సరఫరా జరుగుతుందా లేదా అనేది పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీటి సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## పుణ్యశ్లోక రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాలు

- భద్రాచలం నుండి ఆరంభం



**భద్రాచలం టౌన్,మే 21, ప్రజాజ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి కల్లెం విజయా రెడ్డి భద్రాచలానికి విచ్చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అర్చన నిర్వహించారు. రాముని ఆశీస్సులతో ఈ జయంతి ఉత్సవాల్ని ప్రారంభించడం గర్వకారణమని ఆమె తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొని అహల్యాబాయి హోల్కర్ స్ఫూర్తిదాయక జీవితాన్ని వివరించారు. అహల్యాబాయి 1725లో జన్మించి, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సంస్థానాన్ని మూడు దశాబ్దాల పాటు ధర్మపరంగా పరిపాలించిన గొప్ప రాణి. ఆమె మహేశ్వర్‌ను రాజధానిగా చేసి, దేవాలయాల పునరుద్ధరణ, నదీ పరిరక్షణ, మహిళా శక్తికి ప్రాధాన్యం, పౌరుల సంక్షేమం వంటి పలు రంగాల్లో శాశ్వత సేవలు అందించారన్నారు. రాజకీయం అనేది సేవగా భావించి, ధైర్యంగా పాలించిన అహల్యాబాయి జీవితాన్ని ప్రతి మహిళ, ప్రతి నాయకుడు ఆదర్శంగా తీసుకోవాలి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, మహిళా మోర్చా జిల్లా కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, కో కన్వీనర్లు గూడ విజయ, ముక్కెర కోటేశ్వరి, మహిళా మోర్చా నాయకులు కవిత, సునీత, బీజేపీ నాయకులు పసుపులేటి నాగబాబు, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, పి ఉపేంద్ర, డి వెంకటేశ్వరరావు, ఎమ్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



**టేకులపల్లి,మే21,ప్రజాజ్యోతి :** అక్రమంగా బొలెరో ట్రాలీలో పశువులను తరలిస్తుండగా టేకులపల్లి పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం బుధవా రం ఉదయం బొలెరో ట్రాలీలో ఒక ఆవు,నాలుగు కోడె దూడలు, 2 పేయ దూడలను తరలిస్తున్న ట్రాలీని ఈర్యాతండా వద్ద పోలీస్లు పట్టుకొని నింది తులు అయిన ఎం.డి. మూనీర్, తేజవత్ ప్రసాద్,హైమద్ అను ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# టేకులపల్లిలోఅదనపు కలెక్టర్, డీఆర్డీఓ విద్యాచందన పర్యటన





- విద్యార్థుల యూనిఫామ్ కుట్టు మిషన్ల కేంద్రాన్ని పరిశీలన

**టేకులపల్లి, మే21, ప్రజాజ్యోతి :** మండలంలో జిల్లా అదనపు కలెక్టర్, డిఆర్డిఓ విద్యాచందన బుధవారం పర్యటించి, ఆంజనేయపాలెం గ్రామంలో విద్యార్థుల యూనిఫామ్ కుట్టు మిషన్ల కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసిన కొలతల రిజిస్టర్ ను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థి వారిగా కొలతలు సేకరించార లేదా అని సెంటర్ నిర్వాహకులను అడిగి వారు తెలుసుకున్నారు. కుట్టిన దుస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి విద్యార్థికి యూనిఫామ్ మీద పేరు తప్పనిసరిగా ట్యాగ్ వేసి రాయాలని వారికి సూచించారు. షర్ట్ క్లాత్ ను వెంటనే విద్యాశాఖ అధికారుల తో సమన్వయం చేసుకుని వారి నుండి క్లాత్ ను సేకరించి త్వరగా పూర్తిచేయాలని ఆమె ఆదేశించారు. జూన్ 2వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు యూనిఫామ్ అందజేయాలని వారు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి లో భాగంగా మహిళలకు విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను అప్పగించటం ద్వారా మహిళలకు గౌరవం పెరిగిందని వారు అన్నారు. దానివల్ల గౌరవాన్ని నిలబెట్టుకోవాలని ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని స్థానిక టైలర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవికుమార్, సీసీ నాగమణి, నాగేశ్వరరావు,శిరీష, వీరలక్ష్మి , దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబా మందిరానికి డోలక్ హార్మోనియం బహుకరణ



**భద్రాచలం టౌన్, మే 21(ప్రజాజ్యోతి):** భద్రాచలం వాస్తవ్యులు కోళ్ల శ్రీను 30వేల రూపాయల విలువగల డోలక్ హార్మోనియంసాయి బాబా మందిరానికి కానుకగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి గురువారం మధ్యాహ్నం సాయంత్ర హారతి సేవలకు వీటిని ఉపయోగిస్తామని తెలిపారు. బహుకరణ అందించిన దాతలను ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటో ను అందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీరామ్ శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానానికి భక్తుల వితరణ



**భద్రాచలం కల్చరల్ , మే 21(ప్రజాజ్యోతి ) :**–భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తులకు అన్నదాన నిమిత్తం విశాఖపట్నం మధురానగర్కు చెందిన గవిరెడ్డి కస్తూరి, నాయుడు దంపతులు బుధవారం రూ.100116 వితరణగా అందజేశారు. అదేవిధంగా ఏపీలోని కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం పైడికొండలపాలెంకు చెందిన తాళ్లూరి శ్రీయదత్త అన్నదానానికి రూ.2.50లక్షలు విరాళం అందజేశారు. అనంతరం స్వామి వారికి దాతలు ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# శిక్షణతోనే నాణ్యమైన విద్యాబోధన

- దుమ్ముగూడెం విద్యాశాఖాధికారి సమ్మయ్య

**భద్రాచలం , మే 21 , ప్రజాజ్యోతి:** శిక్షణతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందుతుందని దు మ్ముగూడెం విద్యాశాఖాధికారి సమ్మయ్య అన్నా రు. దుమ్ముగూడెం జడ్పీ హెచ్ ఎస్ నర్సాపురం పాఠ శాలలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేయడం ద్వారా పాఠశాలల్లో విద్యాబోధన మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు. విద్యార్థులకు సులభ రీతిలో అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయు లకు సూచించారు. మెరుగైన విద్యా బోధనతోనే వచ్చే ఏడాది ఫలితాల్లో జిల్లాలోనే దుమ్ముగూడెం మండలం మొదటిస్థానం లో వచ్చేలా కృషిచేయాలని అన్నారు.



## నేడు డయల్ యువర్ డీఎం

**భద్రాచలం, మే 21,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఆర్టీసీ డిపోలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు భద్రాచలం ఆర్టీసీ డిపో పరిధిలోని అన్ని రూట్లకు సంబంధించి సలహాలు, సూచనలు, సమస్యలను 9959225960కు డయల్ చేసి తెలపాలని డీఎం కోరారు.